

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## నిజామాబాద్
## కామారెడ్డి

సోమవారం 4 ఆగస్టు 2025 6 పేజీలు




# కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే అభివృద్ధి

## - నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి

**సూర్య ఇందూర్**

తెలంగాణ రాష్ట్రంలో వచ్చాకే అభివృద్ధి అవుతుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. జనహిత పాదయాత్ర కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆర్మూర్ మండల కేంద్రంలో పాదయాత్ర చేసిన తర్వాత ఆదివారం రోజున పివిఆర్ గార్డెన్లో కార్యకర్త సమావేశం లో పాల్గొన్నారు. ఈ సమావే శానికి ముఖ్య అతిధితులుగా హాజరైనారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చాకే మెరుగైన అభివృద్ధి జరుగుతుందని అన్నారు. మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తుందని, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత 200 యూనిట్ల విద్యుత్, సన్న బియ్యం, రైతు భరోసా, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు వంటి సంక్షేమ పథకాలు అమనవుతున్నాయని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా తిరుగుతున్న సందర్భంగా ఆర్టీసీకి ప్రభుత్వం ఏడు వేల కోట్లు చెల్లించిందని అన్నారు. ఆర్గుల్ గ్రామం అంటే పెట్టింది పేరని, ఇక్కడి నుంచి అర్గుల్ రాజారం మంత్రిగా వ్యవహరించారని అన్నారు. నాణ్యమైన ఎరువులు, నాణ్యమైన విత్తనాలు, రైతులకు ఇస్తుందని చెప్పారు, రైతులకు 20 లక్షల కోట్లు రూపాయలు రుణమాఫీ చేశారని అన్నారు, ఇందిరమ్మ ఇల్లు పేద వాడి కళ అని, పేదవాడి (మిగతా 2లో)






# మహిళల ఆర్థిక స్వావలంబనకై ప్రభుత్వం చేయూత

## - జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క
## - కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యం
## - సమీకృత మండల కార్యాలయాల భవన సముదాయాలకు ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి సీతక్క

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

మహిళల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న చేయూతను సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు సాగాలని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ శిశు సంక్షేమం, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క మహిళలకు పిలుపునిచ్చారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంక ల్పంతో ప్రభుత్వం మహిళల ఆర్థిక పరిపుష్టి కోసం విస్తృత స్థాయిలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని గుర్తు చేశారు. నిజామాబాద్ జిల్లా మోస్రా, చందూర్ మండల కేంద్రాలలో నూతనంగా నిర్మించిన సమీకృత మండల కార్యాలయాల భవన సముదాయాలకు జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదివారం ప్రారంభోత్సవాలు (మిగతా 2లో)



## ఆరోగ్య యోగ కేంద్రాన్ని
# ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

వినాయక నగర్, శ్రీనగర్ కాలనీ రోడ్ నెం.4 లో ఏర్పాటు చేసిన ఆరోగ్య యోగ కేంద్రంను అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ ప్రారంభిం చడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ గ మాట్లాడుతు బిజెపి ప్రభుత్వం మోదీ అధికారంలో వచ్చాక అంతర్జాతీయ స్థాయిలో యోగకు గుర్తింపు వచ్చిందని అన్నారు. "నేటి ఆధునిక జీవనశైలిలో మానవుడు శారీరకంగా, మానసికంగా ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నా ఈ పరిస్థితుల్లో యోగ సాధన ద్వారా ఆరోగ్యవంతమైన జీవనాన్ని పొందవొచ్చు అన్నారు. తనువు, మనస్సు, శరీరాన్ని ఏకం చేసి నిర్వహించే యోగ ఆసనాల వలన మానసిక, శారీరక ధృఢత్వాన్ని పెంపొందించుకోవచ్చు అన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో యోగకు ఎం తో ప్రాధాన్యత ఉందని అందుకే ఇటువంటి కేంద్రాల స్థాపన ద్వారా ప్రజల ఆరోగ్య అభి వృద్ధి చెందుతుంది అన్నారు ప్రతి ఒక్కరు రోజు వారి దినచర్యలో యోగాను అలవరు చుకోవాలని సూచించారు. ఇందూర్‌లో ప్రజ లకు యోగతో పాటు పౌష్టిక ఆహారాన్ని కూడా అందిస్తూన్నా ఈ ఆరోగ్య యోగ కేంద్రం ప్రతి (మిగతా 2లో)






# మహిళల ఆర్థిక స్వావలంబనకై ప్రభుత్వం చేయూత

**(మొదటి పేజి తరువాయి)**

చేశారు. అదేవిధంగా మోస్రాలో జనరల్ ఫంక్షన్ హాల్, చందూర్ లో నూతన గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్, రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తదితరులతో కలిసి లబ్దిదారులకు రేషన్ కార్డుల మంజూరీ పత్రాలు, స్వయం సహాయక మహిళా సంఘాలకు వడ్డీ లేని బ్యాంకు లింకేజీ రుణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలలో మంత్రి సీతక్క మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మహిళల శ్రేయస్సును కాంక్షించే ప్రభుత్వం అని అన్నారు. అందుకే అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు. ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సదుపాయాన్ని కల్పించడమే కాకుండా, ప్రస్తుతం వారిని ఆర్టీసీ అద్దె బస్సులకు యజమానులు చేస్తోందని అన్నారు. పెట్రోల్ బంకులు, మహిళా శక్తి క్యాంటీన్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, స్కూల్ యూనిఫామ్ ల స్టిచింగ్, సోలార్ విద్యుత్ ప్లాంట్ ల ఏర్పాటు వంటి వాటి ద్వారా స్వయం సహాయక మహిళా సంఘాల ఆర్థిక ప్రగతికి బాటలు వేస్తోందని తెలిపారు. మహిళలు లాభదాయకమైన వ్యాపారాలు నిర్వహించుకునేందుకు వీలుగా వడ్డీ లేని రుణాలను అందిస్తోందని, ఏడాదిన్నర కాలంలోనే మహిళా సంఘాలకు రూ. 26 వేల కోట్ల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశామని మంత్రి వివరించారు. ఇందిరమ్మ ఇళ్లను కూడా మహిళల పేరిట మంజూరు చేస్తూ, వారికి భద్రత కల్పిస్తోందని అన్నారు. అంతేకాకుండా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రమాద బీమా, లోన్ బీమా వర్తింపజేస్తున్నామని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ. 500 లకే వంట గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని, రేషన్ కార్డులను కూడా మహిళల పేరుతోనే మంజూరు చేస్తున్నామని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలలో కూడా మహిళా సంఘాలకు ప్రాతి నిధ్యం కల్పించామన్నారు. పేదలు కడుపు నిండా భోజనం చేయాలనే సదాశయంతో తెలంగాణాలోని తమ ప్రభుత్వం దేశంలోనే మరెక్కడా లేనివిధంగా సన్న బియ్యం పంపిణీ చేస్తోందని తెలిపారు. 60 సంవత్సరాల వయస్సు దాటిన మహిళలకు ఇదివరకు స్వయం సహాయక సఘాలలో సభ్యత్వం ఉండేది కాదని, తాము అధికారంలోకి వచ్చాక వారికి కూడా సభ్యత్వాలు కల్పిస్తూ ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించుకునే వారికి లక్ష రూపాయల వరకు వడ్డీ లేని రుణాలను కూడా అందించేలా ఏర్పాట్లు చేశామని గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని మహిళలు అందరూ స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా చేరి, ఆర్థిక అభ్యున్నతికి బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఇదివరకు కేవలం నాలుగు మండలాలతో కూడిన బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గంలో, పరిపాలనా సౌలభ్యం కోసం కొత్తగా మరో ఆరు మండలాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గ కేంద్రమైన బాన్సువాడ మున్సిపాలిటీగా రూపాంతరం చెందిందని అన్నారు. కొత్త మండలాలలో సైతం అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతంగా సేవలు అందించేలా ఒకే చోట అన్ని వసతులతో కూడిన మండల కార్యాలయాల సమీకృత భవన సముదాయాలను నిర్మించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు, రెండు పడక గదుల ఇండ్లు వంటి సంక్షేమ కార్యక్రమాలు విస్తృత స్థాయిలో అమలవుతున్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ళ పథకానికి నిధులు సిద్ధంగా ఉన్నాయని, లబ్దిదారులు నిర్మాణాలను వెంటనే చేపట్టి త్వరితగతిన పూర్తి చేసుకుంటే ప్రభుత్వం వారికి ఆయా దశలను అనుసరిస్తూ రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోందని, ఈ మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సిన అవసరం లేకుండా పూర్తిగా మాఫీ చేస్తోందని అన్నారు. ఈ అవకాశాన్ని లబ్దిదారులు వినియోగించుకోవాలని సూచించారు. కాగా, పోడు పట్టాలను ఇప్పటికే అర్హులను గుర్తించి పంపిణీ చేశామని, ఇంకనూ కొంతమంది అర్హులు మిగిలి ఉన్నందున వారికి కూడా పోడు పట్టాలు అందించేందుకు చొరవ చూపాలని పోచారం శ్రీనివాస్ రెడ్డి మంత్రిని కోరగా, మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమాలలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, డీపీఓ శ్రీనివాస్ రావు, పంచాయతీరాజ్ ఈ.ఈ శంకర్, సంబంధిత శాఖల అధికారులు, మార్కెట్ కమిటీలు, సహకార సంఘాల చైర్మన్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే అభివృద్ధి

**(మొదటి పేజి తరువాయి)**

కలను తీర్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. సంక్షేమ పథకాల్లో 90% అమలు ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల పాలించి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేదని, పేదవాడి గోసను, వినిపించుకోలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడిగి అర్హత టిఆర్ఎస్ పార్టీ కి లేదని అన్నారు. స్థానిక సంస్థల్లో ఉమ్మడి జిల్లాలో ప్రతి స్థానం మనమే గెలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మంచిప్ప ప్రాజెక్టు పాత డిజైన్ ప్రకారమే చేస్తున్నావని అన్నారు. రైతులకు రెండు లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వబోతున్నామని అన్నారు. 3,500 ఇందిరమ్మ ఇండ్లు మన నియోజకవర్గంలో మంజూరు చేసి, ఇండ్లు కొన్ని గోడల వరకు కొన్ని స్లాబ్ వరకు వచ్చాయని అన్నారు, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రెండు విడతలు మూడు విడతలు డబ్బులు కూడా వచ్చాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డును ఇచ్చిందని, అలాగే సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రావడం నిరుపేదలకు ఉచితంగా రేషన్ కార్డులు పంపించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఆర్మూర్ జక్రన్ పల్లి రైతులు ఎర్ర జొన్న, పసుపు ఉద్యమాలు చేసినప్పుడు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై గత ప్రభుత్వం పెట్టిందని అన్నారు, ఎలక్షన్ సమయంలో మనము ఈ కేసులు కొట్టేపిస్తామని మాట ఇచ్చామని గుర్తు చేశారు. నిజాంబాద్ రూరల్ నియోజవర్గం నుంచి చాలామంది గల్ఫ్ దేశాలకు వెళ్తారని, కొంతమంది మరణించడం వల్ల వారి కుటుంబాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుందని అన్నారు. ప్రవాసి ప్రజావాణిలో ప్రతి మంగళవారం శుక్రవారం వారి కష్టాలను చెప్పుకోవచ్చు అని అన్నారు. గల్ఫ్ లో మరణించిన వారికి కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క కుటుంబానికి ఐదు లక్షల చొప్పున ఇవ్వడం జరిగిందని అన్నారు. గల్ఫ్ లో మరణించిన కుటుంబాల మహిళలతో కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కలవడం జరిగింది. అనంతరం గల్ఫ్ బాధితుల కుటుంబాలతో రాష్ట్ర వివరాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, ఏ ఐ సి సి సెక్రటరీ సంపత్ కుమార్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, ఇంచార్జ్ మంత్రి సీతక్క, బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డిలు కలిసి భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు, వివిధ మండలాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ పునర్నిర్మాణానికి విరాళాల అందజేత

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని సిద్ధిరామేశ్వర్ నగర్ గ్రామంలో ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి ఆదివారం మెదక్ జిల్లా రామాయంపేట పట్టణానికి చెందిన పైడి భాను ప్రసాద్ 25 వేల రూపాయలు, సిద్ధిరామేశ్వర్ నగర్ గ్రామానికి చెందిన పార్శి నవీన్ కుమార్ పదివేల ఒక వంద 16 రూపాయలు,బోయిని బలరాం 5 వేల ఒక వంద 16 రూపాయలను ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పునర్ నిర్మాణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ పునర్నిర్మాణానికి భక్తులు పెద్ద ఎత్తున విరాళాలు అందజేయాలని కోరారు. విరాళాలు అందజేసిన భక్తులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పునః నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని కొండాపూర్,భవానిపేట్, పరుమల్లో గ్రామాలలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించారు.భవానిపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త నాగులూరు సాయికుమార్ రోడ్డు ప్రమాదంలో కాలు విరగడంతో విషయం తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యే వారి స్వగృమానికి వెళ్లి ధైర్యం చెప్పి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. పరుమళ్ళ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త చాకలి ఆశయ్య తల్లి మరణించడంతో పరుమళ్ళ గ్రామానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి ఓదార్చారు.వీరి వెంట బిఆర్ఎస్ పార్టీ మండలం అధ్యక్షుడు దివిటీ రమేష్,బిఆర్ఎస్ నాయకులు ముదాం సాయిలు,మైపాల్ రెడ్డి,నర్సింలు, కార్యకర్తలు ఉన్నారు.

# ఆరోగ్య యోగ కేంద్రాన్ని ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే

**(మొదటి పేజి తరువాయి)**

ఒక్కరికీ ఎంతో ఉపయోగకరంగా మారుతుందన్నారు. ఈ ఆరోగ్య యోగ కేంద్రం ద్వారా స్థానికులకు యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం, మరియు ఆరోగ్య సంబంధిత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, నిపుణులైన యోగ గురువుల నేతృత్వంలో ప్రతిరోజూ నిర్వహించనున్న ఈ శిక్షణలు ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే దిశగా కీలక పాత్ర పోషిస్తుంది అన్నారు.కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ పంచారెడ్డి లావణ్య,లింగం యోగ యోగ గురువులు రంజిత్,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, బీజేపీ నాయకులు ప్రభాకర్, మఠం పవన్, హరీష్,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఎంతో ప్రగతి

**- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే.**

**సూర్య -మోపాల్**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఎంతో ప్రగతి సాధించామని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి పేర్కొన్నారు.జక్రాన్ పల్లి మండలం ఆర్గుల్ లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన ఆదివారం ముఖ్యనేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడ్డ 18నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని స్పష్టం చేశారు. మహాలక్ష్మి పథకం వల్ల మహిళలు ఉచిత ప్రయాణాలు చేసారని చెప్పుకొచ్చారు. అర్హులకు రేషన్ కార్డులు ఇస్తున్నామన్నారు. పేదలలు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. అర్హులందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రములో మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, డీసీసీ అధ్యక్షుడు కార్పొరేషన్ ఛైర్మెన్ మానలా మోహన్ రెడ్డి, అర్మూర్, బాల్కొండ నియోజిక వర్గ ఇంచార్జులు,పొద్దుటూరి వినయ్ రెడ్డి, ముత్యాల సునీల్ తదితరులు పాల్గొన్నారు.



## జనహిత పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు

**సూర్య నిజాంసాగర్**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పిసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ల నేతృత్వంలో కొనసాగుతున్న జనహిత పాదయాత్రలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు పాల్గొన్నారు.ఆదివారం జగిత్యాల జిల్లా ఆర్మూర్ మండలం ఆలూరు గ్రామంలో ఉదయం నిర్వహించిన ప్రభాత్ ఫేరీ కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు. అనంతరం ఆలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్క తో కలిసి శ్రమదాన కార్యక్రమం లొ పాల్గొన్నారు. ఈ శ్రమదానం కార్యక్రమంలో పరిసరాలను శుభ్రం చేసి,మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**సూర్య మాక్లూర్**



మండలంలోని మాణిక్ భండార్ పరిధిలో గల ఆర్టీసీ కాలనీలో సన్ రైజ్ సూపర్ స్పెషాలిటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వైద్యులు బీపీ,షుగర్,ఈసీజీ టెస్టులు చేశారు.అలాగే అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు,సిస్టర్లు,గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు సురేష్, రాజేందర్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

# ఛలో హైదరాబాద్ విజయవంతం చేయాలి

## - సన్నాహక సదస్సులో ఎంఆర్‌పిఎస్, విహెచ్‌పిఎస్‌నేతలు

**సూర్య బోధన్**

బోధన్ మండల కేంద్రంలో వికలాంగుల, చేయూత పింఛన్ దారులు మహా గర్జన సన్నాహక సదస్సును లసింగారి భూమయ్య మాదిగ ఎంఆర్‌పిఎస్ మండల ఇన్చార్జి (జిల్లా ప్రధాన కార్యదర్శి) ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సుజాత సూర్యవంశీ విహెచ్‌పిఎస్ జాతీయ అధ్యక్షురాలు మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం చేయూత పెన్షన్‌లన్ని తక్షణమే పెంచాలని, నూతన పింఛన్‌లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఉద్యమాలు చేపడతామన్నారు. ఈ నెల 13 న హైదారాబాద్‌లో నిర్వహించబోయే చలో హైదరాబాద్ మహాగర్జన సభను వికలాంగులు, చేయూత పింఛన్దారులందరూ లక్షలాదిగా తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈనెల 5వ తేదిన ఆర్మూర్‌కు మందకృష్ణ మాదిగ




వస్తున్నారన్నారు. సన్నాహక సదస్సును విజయవంతం చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ. 6000, వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలు నేత, గీత,బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయుత పెన్షన్లను రూ.4000 రూపాయలు పెంచాలి, కండరాల క్షీణతవారికి రూ. 15000 ఇవ్వాలని తక్షణమే పెంచాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీవల్ల పింఛన్లు పెంచడం చేతకాకపోతే నీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తో తాడోపేడో తేల్చుకోటానికి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఉద్యమానికి సిద్ధం అవుతున్నామన్నారు. కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశి, విహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు బీరప్ప, ఉపాధ్యక్షులు సలీం, ఎంఎంఎస్ జాతీయ నాయకురాలు యమున, ఎంఎంఎస్ జిల్లా కన్వీనర్ గుమ్ముట్ల పద్మ, సావిత్రి, ఎంఆర్‌పిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బండారి పోషేట్టి, జిల్లా కార్యదర్శి సోంపూర్ పోచిరాం మాదిగ, విహెచ్‌పిఎస్ నాయకులు అబ్బన్న, భాండే శివకాంత, కిన్నెర మోహన్, ఎర్రోళ్ల మారుతి, భూషణ్, అబ్బయ్య, వికలాంగులు, వృద్ధులు పాల్గొన్నారు.

### ఆవేశంతో పంచాయతీ కార్యదర్శిని కొట్టిన మహిళాపై కేసు నమోదు

**సూర్య -మోపాల్**

మరణ ధ్రువీకరణ పత్రం ఇవ్వడంతో జాప్యం అవుతుందని అవేశానికి లోనైనా ఓ మహిళా మోపాల్ మండలంలోని మంచిప్ప గ్రామానికి చెందిన పంచాయితీ కార్యదర్శి శ్యాంకుమార్ ను కొట్టిన ఘటన చోటు చేసుకుంది. మండల అభివృద్ధి కార్యాలయంలో ఘటన జరగడంతో ఎంపీవో కిరణ్ కుమార్ తో పాటు పంచాయతీ కార్యదర్శులు మద్దతుగా వచ్చి ఠానలో ఫిర్యాదు చేసారు. ఎస్ ఎచ్ వో సుస్మిత తెలిపిన వివరాల ప్రకారం మంచిప్ప గ్రామానికి చెందిన విశ్రాంత ఏఎసై షబ్బీర్ హుస్సేన్ గత జూన్ 17న మృతి చెందాడు. ఆయన మరణ ధ్రువీకరణ పత్రం కోసం భార్య పర్వీన్ బేగం పంచాయతీ కార్యదర్శి కి దరఖాస్తు చేసుకున్నారు. ఈ విషయం తెలిసి ఆ మరణ ధ్రువీకరణ పత్రం తనకు ఇవ్వాలని మరో భార్య రజియా సుల్తానా కోరింది. ఇద్దరిలో ఎవరికి ఇవ్వాలనే దానిపై అడిగేందుకు సదరు కార్యదర్శి ఎంపీడీవో కార్యాలయానికి రాగా అక్కడికి వచ్చిన పర్వీన్ భేగం అతన్ని చూసి దుర్భాషలాడుతూ కాలి చెప్పు చూపుతూ కొట్టెందుకు ప్రయత్నించ్చారు. అక్కడ ఉన్న అధికారులు, సిబ్బంది ఇరువురిని సముదాయించారు. ఈ నేపత్యంలో అవేశానికి లోనైనా పర్వీన్ భేగం కార్యదర్శి చెంప పై కొట్టారు. భాధిత కార్యదర్శి శ్యాంకుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఎచ్ వో సుస్మిత పేర్కొన్నారు.

## మాజీ ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**సూర్యరాజంపేట**



రాజంపేట మాజీ ఎంపీటీసీ గుర్రాల రవి కుటుంబాన్ని ఆదివారం కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ పరామర్శించారు. గత ఐదు రోజుల క్రితం మాజీ ఎంపీటీసీ గుర్రాల రవి తండ్రి గుర్రాల పెద్ద బాలయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ప్రభుత్వ విప్ కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ బాదిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. తండ్రి లేని లోటు తీరనిదని ఆత్మవిశ్వాసం కోల్పోకుండా మనోధైర్యం తెచ్చుకొని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అంతకుముందు గుర్రాల పెద్ద బాలయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నీరుడి శంకర్, జూకంటి మోహన్ రెడ్డి, దుబ్బని శ్రీకాంత్, మచ్చ భాస్కర్, సింహం, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## సంగీత సాహిత్య కవుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య ఇందూర్**



జాతీయ స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఈ రోజు ఇందూరు నగరంలోని లిలిఎల్లమ్మ గుట్ట మున్నూరు కాపు సంఘంలిలి ప్రాంగణంలో కలం స్నేహం అసోసియేషన్ వారు నిర్వహించిన లిలిసంగీత సాహిత్య కవుల ఆత్మీయ సమ్మేళనంలిలి కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లిలిఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరై మాట్లాడుతూ, "స్నేహం అనేది మానవ జీవితంలో అత్యంత విలువైన సంబంధం అన్నారు. కలం ద్వారా స్నేహం పెంచుకుంటూ, భావాల పరస్పర మార్పిడికి వేదిక కల్పిస్తున్న కలం స్నేహం అసోసియేషన్ వంటి సంస్థలు ప్రశంసనీయం" అన్నారు. సమాజాన్ని చైతన్యం చేయడంలో కవులు కళాకారులు ప్రముఖ పాత్ర పోషిస్తాయని కళలు మానవ వికాసానికి తోడ్పడుతాయి అన్నారు. కలల పట్ల ఇంత మంది మహిళలు ఆసక్తి కనపరచడం అద్భుతంగా ఉందని మహిళా సాధికారాతలో భాగంగా ఎందరో కవులను తీర్చి దిద్దుతున్న జాతీయ కలం స్నేహం అసోసియేషన్ అధ్యక్షులు శ్రీమాన్ గోపాల్ ఆచార్య గారిని, ఉపాధ్యక్షులు హరిప్రియ గారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవులు, సాహితీవేత్తలు తమ కవిత్వంతో ప్రేక్షకులను ఆకట్టుకోగా, యువ కళాకారులు నిర్వహించిన సంగీత ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి పలువురు సాహితీ, సంగీత ప్రియులు, స్థానిక ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వివాహ శుభకార్యంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**సూర్య- బిక్కనూర్**

మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త పడమటి బాపురెడ్డి కుమారుడు స్వామి రెడ్డి వివాహం ఆదివారం జరిగింది. ఈ వివాహ శుభకార్యానికి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంటా తిప్పాపూర్ సింగిల్ విండో సొసైటీ చైర్మన్ ఏనుగు వెంకటరెడ్డి, మండల ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు దాయారి సాయిరెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ నర్సారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు దుర్గారెడ్డి, నరేందర్ రెడ్డి, రమేష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, బాపురెడ్డి పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

## ఘనంగా గట్టు మైసమ్మ విగ్రహ పత్రిష్ఠాపన మహొత్సవం

**సూర్య బోధన్**



నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని బురుడు గల్లీలో మేదరి సంఘం ఆరాధ్య ద్కెవం అయిన శ్రీ గట్టు మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహొత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మేదరి సంఘం జిల్లా అధ్యక్షుడు దర్శనం దేవేందర్, జిల్లా సెక్రెటరీ జి. శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి దర్శనం గంగాధర్, లీగల్ అడ్వైజర్ సుదర్శన్, నిజామాబాద్ నగర కార్యదర్శులు ఏగొండ స్వామి, పి.తిరుమల, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి, బిజెపి బోధన్ పట్టణ అధ్యక్షులు పసుపులేటి గోపి కిషన్, బీజేవైఎం అధ్యక్షులు ఎనుగంటి గౌతమ్ గౌడ్, వీ.డి.సి అధ్యక్షుడు గంగాధర్ పట్వారి, ప్రధాన కార్యదర్శి బీర్కూర్ బుజ్జి, గవరపేట శీను, నక్క లింగారెడ్డి, బోధన్ మేదరి సంఘం పెద్దలు సిహెచ్ గంగాధరి, సిహెచ్ నగేష్, దండు పెద్ద సాయిలు, సిహెచ్ రమేష్, మల్లారం ప్రకాష్, దండు చిన్న సాయిలు, కస్ప లింగం, మల్లారం సాయిలు, శంకర్, సతీష్, హనుమంతు, ప్రశాంత్, లాలు, ప్రవీణ్, మహేంద్ర మేదరి సంఘం కుటుంబ సభ్యులు, బుర్రుడు గల్లి వాసులు, శ్రీ గట్టు మైసమ్మ భక్తులు అందరూ భక్తి శ్రద్దలతో పాల్గొన్నారు.

## దూపల్లి లో అఖండ హరినామ స్మరణ సప్త

**సూర్య రెంజల్**



మండలంలోని దూపల్లి లో అఖండ హరినామ స్మరణ సప్త కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహి ంచారు. ఏడు రోజులపాటు చేపట్టినటు వంటి సప్త నిర్వహణ కార్యక్రమ ఆదివారంతో సమస్తం చేపట్టారు. పాడి పంట, వర్షాలు సమృద్ధిగా కురవాలని, గ్రామస్తులు సుఖసంతోషాలతో వర్ధిల్లాలం టూ గత 17 సంవత్సరాల నుండి అఖండ హరినామ స్మరణ సప్త కార్యక్ర మాన్ని నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఏడు రోజులపాటు భజన కీర్తనలతో హనుమాన్ ఆలయంలో 24 మంది జోడి లతో, పాటు భజన భక్తులు హరినామ స్మరణ చేస్తూ సప్తను చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఏడవ రోజు ముగింపు సందర్భంగా గ్రామం లోని ప్రజలందరి కీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో సప్తనిర్వాకులు గంగారెడ్డి, అశోక్, దేవేందర్, భజన మండలి నిర్వాకులు సాయిలు, శంకర్, గ్రామ పెద్దలు లింగన్న యాదవ్, బాబన్న, లక్ష్మణ్, పోశెట్టి, ప్రతాప్, దాసు, గంగారం, సాయిలు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## యువత చదువుతోపాటు క్రీడలలో రాణించాలి

**సూర్య- బిక్కనూర్**




యువత చదువుతోపాటు క్రీడలలో రాణించాలని మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పురం రాజమౌళి చెప్పారు. ఆదివారం క్రీడాభారతి ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలలో విజయం సాధించిన క్రీడాకారులకు ఆయన బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాభారతి ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రెండవ ఎస్ ఐ నరేందర్, బి ఎం ఎస్ రాష్ట్ర కార్యదర్శి సందుగారి రవీందర్ రెడ్డి, రామదండు ప్రతినిధులు రమేష్ యాదవ్, సాయికుమార్, సింగం శ్రీనివాస్, గంగారం క్రీడాకారులు పాల్గొన్నారు.

## పోక్సో కేసు నమోదు

**సూర్య -మోపాల్**

మోపాల్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక చిత్రాలను సామాజిక మధ్యమంలో పెట్టిన వ్యక్తి పై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్ఎచ్ వో సుస్మిత తెలిపారు. బాలికపై జరిగిన వేధింపులకు రాష్ట్ర పోలీస్ ప్రత్యేక విభాగం గుర్తించింది. వారి సూచనల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# మహిళల ఆర్థిక స్వావలంబనకై ప్రభుత్వం చేయూత

**- జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ**

**సూర్య.. బాన్సువాడ.**

మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న చేయూతను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ శిశు సంక్షేమం, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క ) పిలుపునిచ్చారు. బాన్సువాడ నియోజకవర్గం మోస్రా, చందూర్ మండల కేంద్రాల్లో నూతనంగా నిర్మించిన సమీకృత మండల కార్యాలయాల భవన సముదాయాలు, మోస్రాలో జనరల్ ఫంక్షన్ హాల్, చందూర్ లో నూతన గ్రామ పంచాయతీ భవనాలను ఆదివారం ఆమె ప్రారంభించారు. లబ్ధిదారులకు రేషన్ కార్డుల మంజూరీ పత్రాలు, స్వయం సహాయక మహిళా సంఘాలకు వడ్డీ లేని బ్యాంకు లింకేజీ రుణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కోటి మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం మహిళల కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయాన్ని కల్పించిన్నట్లు తెలిపారు. పెట్రోల్ బంకులు, మహిళా శక్తి క్యాంటీన్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, స్కూల్ యూనిఫామ్ ల బాధ్యత, సోలార్ విద్యుత్ ప్లాంట్ ల ఏర్పాటుతో స్వయం సహాయక సంఘాల



మహిళలకు ఆర్థిక ప్రగతికి బాటలు వేస్తోందని చెప్పారు. మహిళలువ్యాపారాలు నిర్వహించుకునేందుకు వీలుగా వడ్డీ లేని రుణాలను అందిస్తోందని,ఏడాదిన్నర కాలంలోనే మహిళా సంఘాలకు రూ. 26 వేల కోట్ల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశామని వివరించారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ. 500 లకే వంట గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని,రేషన్ కార్డులను కూడా మహిళల పేరుతోనే మంజూరు చేస్తున్నామని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల్లో కూడా మహిళా సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించామన్నారు. 60సంవత్సరాల వయస్సు దాటిన మహిళలకు స్వయం సహాయక సఘాలలో సభ్యత్వం ఉండేది కాదని, తాము అధికారంలోకి వచ్చాక వారికి కూడా సభ్యత్వాలు కల్పిస్తూ ఆర్థికప్రయోజనాలుకల్పిస్తున్నామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించుకునే వారికి రూ. లక్ష వరకు వడ్డీ లేని రుణాలను అందించేలా ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు,ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,కొత్త మండలాల్లో సైతం అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతంగా సేవలు అందించేలా ఒకే చోట అన్ని వసతులతో కూడిన మండల కార్యాలయాల సమీకృత భవన సముదాయాలను నిర్మించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు విస్తృతస్థాయిలో అమలవుతున్నాయని, ఇందిరమ్మ ఇళ్ళ పథకానికి నిధులు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. లబ్ధిదారులు నిర్మాణాలను వెంటనే చేపట్టి త్వరితగతిన పూర్తి చేసుకుంటే ప్రభుత్వం రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోందని, ఈ మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సిన అవసరం లేకుండా పూర్తిగా మాఫీ చేస్తోందని అన్నారు.పోడు పట్టాలను ఇప్పటికే అర్హులను గుర్తించి పంపిణీ చేశామని, కొంతమంది అర్హులు ఉన్నారని, వారికి కూడా పోడు పట్టాలు అందించేందుకు చొరవ చూపాలని పోచారంమంత్రి దృష్టికితీసుకెళ్లడంతో సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, డీసీసీబీ మాజీ ఛైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలి

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు వివరించాలని, టిపిసిసి జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి చెప్పారు. ఆదివారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ చేపట్టిన పాదయాత్ర సందర్భంగా నిజామాబాద్ జిల్లాలో నిర్వహించిన ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## బోనాల ఉత్సవంలో పాల్గొన్న మాజీ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని రామేశ్వర్ పల్లి మాజీ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తక్కల్ల నర్సారెడ్డి కుటుంబ సభ్యులు హైదరాబాద్ లోని బోడుప్పల్ లో ఆదివారం నిర్వహించిన బోనాల ఉత్సవంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా శ్రావణమాసంలో బోడుప్పల్ లో బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని, ప్రతి సంవత్సరం అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకుంటున్నట్లు ఆయన చెప్పారు. వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారికి బోనం సమర్పించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తక్కల్ల నర్సారెడ్డి కుటుంబ సభ్యులతో పాటు భక్తులు పాల్గొన్నారు

## కామారెడ్డి జిల్లా బిజెపి శాఖ ఆధ్వర్యంలో మహాసంపర్క్ అభియాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర శాఖ బిజెపి ఆది నాయకత్వం పిలుపుమేరకు కామారెడ్డి జిల్లాలో ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో సాధించిన ప్రగతిని, చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, నెరవేర్చని హామీలపై కరపత్రాలు, స్టిక్కర్ ల ద్వారా ప్రజలకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగే ప్రతి అభివృద్ధి పనికి కేంద్రం అన్ని రకాల సహాయసహకాలు అందిస్తుంది అని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఖాతాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస యోజన పథకం ద్వారా డబ్బులు జమ చేస్తుందని, ఉపాధి హామీ పథకం కేంద్రం నిధులతో నడుస్తుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితే సర్పంచ్, మున్సిపల్ ఖాతాల్లో నేరుగా కేంద్ర ప్రభుత్వం డబ్బులు జమ చేస్తుందని కానీ రాష్ట్ర ప్రభుత్వం ఓటమి భయంతో ఎన్నికలు నిర్వహించక పోవడం వల్ల గ్రామాలకు నిధులు రావడం లేదని అన్నారు. కామారెడ్డి శాసన సభ్యులు గా కాటిపల్లి వెంకట రమణ రెడ్డి గెలిచిన తర్వాత ఎలాంటి రాజకీయ కక్ష్యలు లేకుండా నియోజకవర్గం ప్రశాంతంగా ఉందని, వెంకట రమణ రెడ్డి గారు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఇంటింటికి సేవలు చేస్తున్నారని గుర్తు చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. అందుకు మద్దతు తెలిపే వారు 9240015366 నంబర్ కి మిస్ కాల్ ఇచ్చి బీజేపీని బలపరచలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి అసెంబ్లీ కన్వీనర్ కుంట లక్ష్మారెడ్డి నాయకులు శ్రీనివాస్ వేణు రజినీకాంత్ లక్ష్మీపతి రఘు రాజగోపాల్ భరత్ ధనలక్ష్మి భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ తెలంగాణకు ఇచ్చిన నిధులను కడప కడపకు తెలియజేయాలి

**-బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు క్రాంతి**

**సూర్య,లింగంపేట్**



బిజెపి పార్టీ తెలంగాణకు ఇచ్చిన నిధులను కడప కడపకు తెలియజేయాలని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు క్రాంతి కార్యకర్తలకు సూచించారు. ఆయన ఆదివారం లింగంపేట్ మండల కేంద్రంలోని బిజెపి నాయకులతో కలిసి బిజెపి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల జెడ్పిటిసి,ఎంపిటిసి, ఎలక్షన్లకు కేంద్ర ప్రభుత్వం తెలంగాణకి ఇచ్చినటువంటి పథకాలపై ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈరోజు ప్రజలకు ఇస్తున్న టువంటి ఆరుకిలోల సన్న బియ్యం, యూరియా పై 1400 రాయితీ,డీఏపీ బస్త పై1200 రాయితీ తోపాటు రైతులకు పంటకు కావల సిన గిట్టుబాటు ధర కేవలం కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందని పేర్కొన్నారు. రైతులు కూడా బిజెపి పార్టీకి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఇట్టి విషయా లు గ్రామ గ్రామాన గడప గడపకు ప్రజలకు వివరించాలని అన్నారు. రాను న్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల కష్టాలు తీరుస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి రాష్ట్రంగా తీర్చగలిగే టువం టి ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అన్నారు. ఈ కార్యక్ర మంలో మం డల జెడ్పిటిసి,ఎంపిటిసిల కన్వీనర్ మహారాజుల మురళి, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడు రాజరాం బాలయ్య,మండల ప్రధాన కార్యదర్శి ఆకుల విష్ణువర్ధన్,మండల ఉపాధ్యక్షుడు దురిశెట్టి రవి, కోల అల్లూరి,శివన్న గారి నవీన్ కుమార్, సీనియర్ నాయకులు పెద్ద శివయ్య, శివరాత్రి నారాయణ,చిరంజీవి, సంపత్, రవి, మహేష్,అశోక్, బందెల భీమయ్య, బానాపూర్ సాయిలు, పాల్గొన్నారు.

## సిద్ధిరామేశ్వర ఆలయంలో శివ గీతా యజ్ఞం

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులోని దక్షిణ కాశీ గా పిలవబడే సిద్ధిరామేశ్వర ఆలయ ఆవరణలో ఆదివారం శివజ్ఞాన ప్రచార సమితి ఆధ్వర్యంలో శివగీత యజ్ఞాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యం పేట గణేష్ శర్మ దంపతు లు యజ్ఞాన్ని నిర్వహించారు. శ్రావణమాసం సందర్భంగా లోక కళ్యాణార్థం యజ్ఞాన్ని నిర్వహించినట్లు భక్తులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన శనిశెట్టి రాజలింగం, వెంకటేశం, సురేష్ ల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## క్రీడా పోటీల్లో సత్తా చాటిన మైనార్టీ విద్యార్థులు

**సూర్య రెంజల్**



మండలంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు జిల్లా అథ్లెటిక్స్ క్రీడా పోటీల్లో సత్తా చాటినట్లు పాఠశాల ప్రిన్సిపల్ అర్షియా నజుమా తెలిపారు. ఆదివారం పాఠశాలలో జిల్లా అథ్లెటిక్స్ క్రీడా పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులకు పాఠశాల తరఫున అభినందనలు తెలిపారు. అండర్ 18 విభాగంలో షార్ట్ పుట్ మరియు లాంగ్ జంప్ లో ఇద్దరు విద్యార్థినిలు గోల్డ్ మెడల్ ను సాధించినట్లు తెలిపారు. అండర్ 18 విభాగంలో మరో విద్యార్థిని ఓవరాల్ ఛాంపియన్షిప్ ను కైవసం చేసుకున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ క్రీడా పోటీలకు ఇద్దరు ఎంపికైనట్లు పిఈటి శ్యామల తెలిపారు. సత్తా చాటిన విద్యార్థులకు మెమొంటలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ భాగ్య శ్రీ, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## హనుమాండ్ల రాజును పరమార్శించిన ప్రభుత్వ సలహాదారులుషబ్బీర్ అలీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి పట్టణ కేంద్రంలో శుక్రవా రం రోజు హనుమండ్ల రాజు సతీమణి అనారోగ్యంతో గత సంవత్సరం నుండి హైదరాబాదులో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మరణించింది. మరణి ంచిన వార్త తెలియగానే తెలంగాణ రాష్ట్ర సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ హనుమండ్ల రాజు ఇంటికి వచ్చి ఆయన కుటుంబాన్ని పరామర్శిం చారు. గత పోయిన ఐదు సంవత్సరాల క్రితం ఆయన వార్డ్ కౌన్సిలర్ గా పోటీ చేసి ఓడిపోవడం జరిగింది. కాంగ్రె స్ పార్టీలో ఒక మంచి మహిళా నాయకురాలు ను కోల్పోవడం జరిగిందని షబ్బీర్ అలీ ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం రాజు కుటుంబానికి మరి యు ఆయన కుమారునికి అండగా ఉంటానని వారికి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పండ్ల రాజు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మసూద్. గుడుగుల శ్రీనివాస్. గ్రంథా లయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి. మాజీ చైర్మన్ పున్న రాజేశ్వర్. మెడి కల్ రాజు. ఆనంద్. జమీల్. లక్కపతిన్ని గంగాధర్. కాంగ్రెస్ నాయకులు మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ

## - నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మా రెడ్డి వెంకట్రామిరెడ్డి..!

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండల పరిధిలో ఆదివారం పలు శుభకార్యాల వేడుకల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మారెడ్డి వెంకట్రాంరెడ్డి లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మండలంలోని అన్నసాగర్ గ్రామానికి చెందిన పెరుగు రమణ కూతురు సింధు వివాహం ఆదివారం ఎల్లారెడ్డి పట్టణంలోని ముత్యపు రాఘవుల కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది. ఈ శుభకార్యానికి హాజరైన మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మా రెడ్డి వెంకట్రామిరెడ్డి లు వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన కానుకంటీ సంతోషి కూతురు రక్షిత వివాహం ,జె ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్లో వైభవంగా జరగగా, ఈ వేడుకలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్, కుడుముల సత్యనారాయణ నూతన దంపతులను ఆశీర్వచనాలు అందించారు. అదేవిధంగా జిత్య తండాకు చెందిన విశ్లావత్ చందర్ కూతురు సొంక పెళ్లిచూపులు కార్యక్రమంలో కూడా వారు హాజరై, కాబోయే కొత్త దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మారెడ్డి వెంకట్రాంరెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యుడు సామెల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ బొండ్ల సాయిలు, సొసైటీ డైరెక్టర్ సుఖేందర్ రెడ్డి, ఆల్ ఇండియా బంజారా సంఘం మండల అధ్యక్షుడు కోల రాముల నాయక్, లడ్డు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి సెకనుకు రెండు యూనిట్ల రక్తం అవసరం

## - రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయం

### - ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో సహకార బ్యాంకులో సహాయ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న ఎల్లారెడ్డి కేంద్రానికి చెందిన లింగయ్య గారి సాయి ప్రణీత్ గౌడ్ మానవత దృక్పథంతో ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచారని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి సెకనుకు రెండు యూనిట్ల రక్తం అవసరం ఉన్నదని ప్రతిరోజు 30 మిలియన్ల రక్తాన్ని వివిధ అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి అందజేయడం జరుగుతుందని అన్నారు. 2007లో ఆపదలో ఉన్న వారికి రక్తాన్ని అందజేయడం కోసం ప్రారంభించిన రక్తదాన కార్యక్రమాలు నేటికీ రాష్ట్రమంతా విస్తరించి ప్రతిరోజు ఐదు నుండి పదిమందికి సకాలంలో రక్తాన్ని అందజేయడానికి కృషి చేస్తున్నామని రక్తదాతలు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని ఎలాంటి సంబంధం లేకపోయినా రక్తసంబంధంతో ప్రాణదాతలుగా నిలుస్తున్న రక్తదాతలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు, రక్తదానం చేసిన సాయి ప్రణీత్ కి ప్రశంస పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షులు పర్వ వెంకటరమణ,లింగయ్య గారి మహేందర్ గౌడ్ లు పాల్గొనడం జరిగింది.

## రాజ్యసభ ఫ్లోర్ లీడర్ కేఆర్.సురేష్ రెడ్డిని కలిసిన మాజీ జెడ్పిటిసి

**సూర్య, నాగిరెడ్డిపేట్,**



బిఆర్ఎస్ పార్టీ రాజ్యసభ ఫ్లోర్ లీడర్ కెఆర్. సురేష్రెడ్డి నివాసం హైదరాబాదులో కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలం మాజీ జడ్పిటిసి ఉమన్నగారి మనోహర్ రెడ్డి మర్యాదపూర్వకంగా ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా నాగిరెడ్డిపేట్ మండల జడ్పిటిసి ఉమన్నగారి మనోహర్ రెడ్డి కెఆర్.సురేశ్ రెడ్డిని శాలువతో సన్మానించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ బలోపేతంపై చర్చించారు. రాబోయే సర్పంచ్,ఎంపీటీసీ,జెడ్పిటిసి ఎన్నికల్లో గులాబీ జెండాను ఎగురవేసేందుకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు గట్టిగా కృషి చేయాలని కెఆర్.సురేష్ రెడ్డి సూచించడం జరిగిందని మాజీ జెడ్పిటిసి మనోహర్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఎవరు నమ్మడం లేదని రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో గట్టి అభ్యర్థులను బరిలో దింపాలని కేఆర్.సురేష్రెడ్డి తెలపడం జరిగిందన్నారు. అలాగే బిఆర్ఎస్ పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి మంచి భవిష్యత్తు ఉంటుందని భరోసా ఇచ్చారన్నారు.

# పోక్సో కేసు నమోదు

**సూర్య -మోపాల్**

మోపాల్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక చిత్రాలను సామాజిక మద్యమంలో పెట్టిన వ్యక్తి పై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్ఎచ్ వో సుస్మిత తెలిపారు. బాలికపై జరిగిన వేధింపులకు రాష్ట్ర పోలీస్ ప్రత్యేక విభాగం గుర్తించింది. వారి సూచనల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## కామారెడ్డి జిల్లా బిజెపి శాఖ ఆధ్వర్యంలో మహాసంపర్క్ అభియాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర శాఖ బిజెపి ఆది నాయకత్వం పిలుపుమేరకు కామారెడ్డి జిల్లాలో ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో సాధించిన ప్రగతిని, చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, నెరవేర్చని హామీలపై కరపత్రాలు, స్టిక్కర్ ల ద్వారా ప్రజలకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగే ప్రతి అభివృద్ధి పనికి కేంద్రం అన్ని రకాల సహాయసహకాలు అందిస్తుంది అని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఖాతాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస యోజన పథకం ద్వారా డబ్బులు జమ చేస్తుందని, ఉపాధి హామీ పథకం కేంద్రం నిధులతో నడుస్తుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితే సర్పంచ్, మున్సిపల్ ఖాతాల్లో నేరుగా కేంద్ర ప్రభుత్వం డబ్బులు జమ చేస్తుందని కానీ రాష్ట్ర ప్రభుత్వం ఓటమి భయంతో ఎన్నికలు నిర్వహించక పోవడం వల్ల గ్రామాలకు నిధులు రావడం లేదని అన్నారు. కామారెడ్డి శాసన సభ్యులుగా కాటిపల్లి వెంకట రమణ రెడ్డి గెలిచిన తర్వాత ఎలాంటి రాజకీయ కక్ష్యలు లేకుండా నియోజకవర్గం ప్రశాంతంగా ఉందని, వెంకట రమణ రెడ్డి గారు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఇంటింటికి సేవలు చేస్తున్నారని గుర్తు చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. అందుకు మద్దతు తెలిపే వారు 9240015366 నంబర్ కి మిస్ కాల్ ఇచ్చి బీజేపీని బలపరచలని పిలుపునిచ్చారు.

# కురుమలు అన్ని రంగాల్లో రాణించాలి

## - కురుమల ఆత్మీయ సమ్మేళనంలో

### - జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు మరికంటి భూమన్న,కురుమ బెల్లం చంద్రన్న కురుమ...!

**సూర్య ఎల్లారెడ్డి**



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కురుమలు పోటీ చేయాలని రాజకీయాల్లో మన కురుమలకు గుర్తింపు రావాలని జిల్లా కురుమ అధ్యక్షుడు మరికంటి భూమన్న అన్నారు ఐకమత్యంతో ఉండి అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు కురుమ సంఘం జిల్లా,అధ్యక్షులు మార్కంటి బూమన్న, జిల్లా ఉపాధ్యక్షులు బెల్లం చంద్రన్నల ఆధ్వర్యంలో, ఆదివారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని బాలా గౌడ్ ఫంక్షన్ హాల్లో కురుమల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ... కురుమలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలన్నారు. రాజకీయాలకు అతీతంగా ఒకరినొకరు సహ కరించుకోవాలని సూచించారు. కురుమలంతా సంఘటితంగా ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుచ్చన్న, ఎల్లారెడ్డి మండల కురుమ అధ్యక్షులు పోసన్ పల్లి సాయిలు కురుమ, చిరంజీవులు కురుమ, పద్మా రావ్ కురుమ అన్ని మండలాల కురుమ కులస్తులు, పాల్గొన్నారు.

## గ్రంథాలయాల సమయాల్లో మార్పు తో పాఠకుల్లో అసంతృప్తి

**సూర్య ఎల్లారెడ్డి**



గ్రంథాలయాల సమయాల్లో మార్పు చేయడంపై పాఠకుల్లో ,నిరుద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ ఏర్పాటు చేసిన కొత్త సమయాలు చాలా మందికి అనుకూలంగా లేవని పాఠకులు చెబుతున్నారు. గ్రంథాలయం పాత సమయాలైన ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 7 గంటల వరకూ గ్రంథాలయాలు పనిచేయడంవల్ల పాఠకులు, నిరుద్యోగుల్లో తమ సమయానికి అనుగుణంగా పుస్తకాలు, పత్రికలు చదివే అవకాశం పొందేవారని తెలిపారు. ప్రస్తుతం పాఠశాలలు, కార్యాలయాల సమయాల్లోనే గ్రంథాలయాలు తెరిచి ఉండటంతో ఉపయోగించలేని పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. ఈ నేపథ్యంలో, ప్రజల అవసరాలను పరిగణనలోకి తీసుకుని మునుపటి సమయాలను పునఃప్రారంభించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. అదనంగా, నిరుద్యోగ యువతకు ప్రత్యేకంగా ఉదయం 7 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకూ గ్రంథాలయాలు తెరిచి ఉంచాలని, పబ్లిక్ సెలవు లో కూడా సేవలు అందుబాటులో ఉండేలా చూడాలని వారు అధికారులను కోరుతున్నారు.

# నాణ్యమైన భోజనాన్ని అందించాలి

## - రవీందర్ గౌడ్

**సూర్య ..బాన్సువాడ.**



వసతి గృహ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఏ.ఐ.ఎస్.బి. జిల్లాఅధ్యక్షులు రవీందర్ గౌడ్ అన్నారు. బాన్సువాడ నియోజకవర్గంవర్ని మండలం కేంద్రంలోనీ (ఎస్.సి, ఎస్.టి,కేజీబీవీ) బాయ్స్, బాలికల వసతి గృహలను ఆదివారం ఆయన సందర్శించారు. వసతి గృహాల్లో భోజన నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈమధ్యకాలంలో రాష్ట్ర వ్యాప్తంగా పలుసంక్షేమ హాస్టళ్లల్లో తరచూ, ఫుడ్ పాయిజన్ సంఘటనలుచోటు చేసుకుంటున్నాయన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని తప్పనిసరిగా అందించాలన్నారు. కనీస అవసరాలు తీర్చుకునే మరుగుదొడ్లు, స్నానపు గదులుస్థితిగతులను మెరుగుపర్చాలన్నారు. ప్రిన్సిపాల్, వార్డెన్, ఉపాధ్యాయులు,సిబ్బందిలు విద్యార్థులకూ అందించే భోజనం విషయంలో ఎప్పటికికప్పుడు నాణ్యతను పరిశీలించాలన్నారు. వసతి గృహాల్లో ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులకూ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచి భోజనాన్ని అందించాలని వసతి గృహ ప్రిన్సిపాల్,వార్డెన్,ఉపాధ్యాయులకూ,సిబ్బందికి సూచించారు.

## ఆర్టీసీ బస్సు-ట్రాక్టర్ ఢీ... పలువురికి గాయాలు

**సూర్య కామరెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామ శివారులో ఆదివారం సాయంత్రం ఆర్టీసీ బస్సు, ట్రాక్టర్ ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. కామారెడ్డి నుంచి అన్నారం గ్రామానికి వెళ్తున్న ఆర్టీసీ బస్సు గర్గుల్ గ్రామం వద్ద ఎదురు ఎదురుగా ట్రాక్టర్ బస్సు ఢీకొన్నట్లు స్థానికులతో పాటు ప్రయాణికులు తెలిపారు. దీంతో బస్సు డ్రైవర్ సడెన్గా బ్రేక్ వేయడంతో బస్సులో ఉన్న ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారిని కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అన్నారం గ్రామానికి చెందిన గన్నారం పద్మ, తిమ్మకపల్లి కి చెందిన చిట్టాపురం లక్ష్మి, రామారెడ్డి కి చెందిన మాధవి, సయ్యద్ బీ లకు గాయాలు కాగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే ట్రాకర్ బస్సు ముందు భాగాన్ని ఢీకొనడంతో బస్సు స్వల్పంగా దెబ్బతింది. కాగా ఈ విషయమై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని దేవునిపల్లి పోలీసులు పేర్కొన్నారు.

## వివాహ శుభకార్యంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త పడమటి బాపురెడ్డి కుమారుడు స్వామి రెడ్డి వివాహం ఆదివారం జరిగింది. ఈ వివాహ శుభకార్యానికి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ జనహిత పాదయాత్రలో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారుడు

**సూర్య కామారెడ్డి రెడ్డి జిల్లా ప్రతినిధి**

నిజామాబాదు జిల్లా ఆర్గుల్ లోని PVR ఫంక్షన్ హాలులో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కార్యకర్తల సమీక్ష సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ పీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ , మంత్రి శ్రీమతి సీతక్క , ఎమ్మెల్యే లు సుదర్శన్ రెడ్డి , భూపాతి రెడ్డి , తోట లక్ష్మీకాంత్ , మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఎమ్మెల్సీ వెంకట్ కార్పొరేషన్ చైర్మన్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ



మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ ఢంక మోగిస్తుందని ఆయన అన్నారు. అంతేకాకుండా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ నాయకులు సంబంధిత డీసిసి మాజీ కౌన్సిలర్లు మాజీ జడ్పీ చైర్మన్లు ఎంపీపీలు ప్రతి ఒక్కరు క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి పని చేసే విధంగా కృషి చేయాలని ఆయన తెలిపారు అప్పుడే విజయం కాంగ్రెస్ వరిస్తుందని ఆయన అన్నారు కలిసికట్టుగా పనిచేస్తే ఏదైనా సునాయాసంగా గెలవచ్చని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లాకు చెందిన డిసిసి అధ్యక్షులతో పాటు మాజీ కౌన్సిలర్ ఎంపీపీలు జడ్పీ సభ్యులు ఇతర నాయకులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో రాణించి సత్తా చాటాలి

**- ఆర్కే డిగ్రీ కళాశాల అధినేత డాక్టర్ జైపాల్ రెడ్డి**

**సూర్యకామారెడ్డి జిల్లా ప్రతినిధి**




విద్యార్థులు చదువులతో పాటు అన్ని రంగాల్లోని క్రీడాల్లో రాణించి సత్తా చాటాలని ఉపాధ్యాయులు పన్యాల బాపురెడ్డి, ఆర్కే డిగ్రీ కళాశాల అధినేత డాక్టర్ జైపాల్ రెడ్డి, అన్నారు. జిల్లా అథ్లెటిక్స్ అధ్యక్షుడు దత్తు, జిల్లా వాలీబాల్ కోశాధికారి దీపిక లు పాల్గొన్నారు. అంతేకాకుండా కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో క్రీడాభారతి ఆధ్వర్యంలో మండలం లోని అన్ని గ్రామాలలోని వాలీబాల్ క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ క్రీడలను ప్రారంభించి ఈ సందర్భంగా మాట్లాడారు. విద్యార్థులు చదువులు ఎంత ముఖ్యమో, క్రీడల్లో రాణించి రాష్ట్ర, దేశ, విదేశాల్లో సత్తా చాటాలని అన్నారు. విద్యార్థులు చెడు వ్యాసనాలకు దూరంగా ఉండడానికి క్రీడలకు ఎక్కువగా సమయం కేటాయించాలని అన్నారు. అన్ని రంగాల్లో రాణించి తన ప్రతిభను కనబడుచుకొని అందరికీ ఆదర్శం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తీగల తిరుమల గౌడ్, దోమకొండ ఆశ్చర్య అధ్యక్షుడు కదిరి మోహన్ రెడ్డి, అంబటి అనిల్ కుమార్, మర్రి శేఖర్,దోమకొండ ఎక్సైజ్ ఎస్సై, శ్రీనివాస్, బాలకృష్ణ,, దోమకొండ సిద్ధరాములు, జీ నరేష్, సరికొండ మనీ రెడ్డి, సిరికొండ అఖిల్ చారి పాల్గొన్నారు.

## 5న కామారెడ్డికి మందకృష్ణ మాదిగ రాక

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఈ నెల 5 న నిర్వహించే కార్యక్రమనికి మందకృష్ణ మాదిగ రానున్నట్లు వికలాంగుల హక్కుల పోరాట సమతి అధ్యక్షుడు కోలా బాలారాజ్ గౌడ్ తెలిపారు. వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మికులు చేనేత కార్మికులు అందరూ హాజరుకావాలన్నారు.ఈ కార్యక్రమం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని లక్ష్మీదేవి గార్డెన్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. 4000 పెన్షన్, 6000 పెన్షన్ కోసం రెండు వేల పెన్షన్ కోసం చేస్తున్నటువంటి ఈ పోరాటానికి వికలాంగసోదరులు, వృద్ధులు, వితంతువులు, హాజరు కావాలన్నారు.

## రాజ్యసభ ఫ్లోర్ లీడర్ కేఆర్.సురేష్ రెడ్డిని కలిసిన మాజీ జెడ్పీటిసి

**సూర్య, నాగిరెడ్డిపేట్,**

బిఆర్ఎస్ పార్టీ రాజ్యసభ ఫ్లోర్ లీడర్ కెఆర్. సురేష్రెడ్డి నివాసం హైదరాబాదులో కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలం మాజీ జడ్పీటిసి ఉమన్నగారి మనోహర్ రెడ్డి మర్యాదపూర్వకంగా ఆదివారం కలిశారు.ఈ సందర్భంగా నాగిరెడ్డి పేట్ మండల జడ్పీటిసి ఉమన్నగారి మనోహర్ రెడ్డి కెఆర్.సురేశ్ రెడ్డిని శాలువతో సన్మానిం చారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీ బలోపేతంపై చర్చించారు.రాబోయే సర్పంచ్,ఎంపీటీసీ,జెడ్పీటిసి ఎన్నికల్లో గులాబీ జెండాను ఎగురవేసేందుకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు గట్టిగా కృషి చేయాలని కెఆర్.సురేష్ రెడ్డి సూచించడం జరిగిందని మాజీ జెడ్పీటిసి మనోహర్ రెడ్డి తెలిపారు.కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఎవరు నమ్మడం లేదని రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో గట్టి అభ్యర్థులను బరిలో దింపాలని కేఆర్.సురేష్రెడ్డి తెలపడం జరిగింద న్నారు.

## మాచాపూర్ లో తులం నర బంగారం చోరీ...!

**- దొంగతనం జరిగిన స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్సై బొజ్జ మహేష్**

**సూర్యఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని మాచాపూర్ గ్రామానికి చెందిన బైరం జెకోబ్ అనే వ్యక్తి ఇంట్లో దొంగలు పడి తులం నర బంగారం దొంగిలించారని స్థానిక ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు. జరిగిన దొంగతనంపై ఆదివారం కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు మాచాపూర్ గ్రామానికి చెందిన బైరం జకోబ్ కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నాడన్నారు. అంకోల్ క్యాంపు లో ఉంటున్న ఇతని కుమారుడికి ఆరోగ్యం బాగోలేకపోవడంతో వారం రోజుల క్రితం తమ ఇంటికి తాళం వేసి కుమారుడని చూడటానికి భార్యతో వెళ్లి అక్కడే ఉన్నాడని చెప్పారు. ఉదయం 6 గంటలకు ఇతని ఇంటి తాళాలు పగలగొట్టబడి ఉండడం చూసి అతని తమ్ముడు శ్రీనివాస్ తన అన్నకు సమాచారం ఇచ్చాడన్నారు. జెకోబ్, తన కుటుంబ సభ్యులు తో వచ్చిచూడగా బీరువా తాళాలు పగలగొట్టబడి ఉందని ఆయన పేర్కొన్నారు. బీరువాలో ఉంచిన తులం గోల్డ్ చైన్, అర తులం ఉంగరం లు కనిపించలేవు అని ఫిర్యాదు చెయ్యగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ వివరించారు.

## కురుమలు అన్ని రంగాల్లో రాణించాలి

**- కురుమల ఆత్మీయ సమ్మేళనంలో**

**- జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు మరికంటి భూమన్న,కురుమ బెల్లం చంద్రన్న కురుమ...!**

**సూర్య ఎల్లారెడ్డి**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కురుమలు పోటీ చేయాలని రాజకీయాల్లో మన కురుమలకు గుర్తింపు రావాలని జిల్లా కురుమ అధ్యక్షుడు మరికంటి భూమన్న అన్నారు ఐకమత్యంతో ఉండి అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు కురుమ సంఘం జిల్లా,అధ్యక్షులు మార్కంటి బూమన్న, జిల్లా ఉపాధ్యక్షులు బెల్లం చంద్రన్నల ఆధ్వర్యంలో, ఆదివారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని బాలా గౌడ్ ఫంక్షన్ హాల్లో కురుమల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ... కురుమలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలన్నారు. రాజకీయాలకు అతీతంగా ఒకరినొకరు సహ కరించుకోవాలని సూచించారు. కురుమలంతా సంఘటితంగా ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుచ్చన్న, ఎల్లారెడ్డి మండల కురుమ అధ్యక్షులు పోసన్ పల్లి సాయిలు కురుమ, చిరంజీవులు కురుమ, పద్మా రావ్ కురుమ అన్ని మండలాల కురుమ కులస్తులు, పాల్గొన్నారు.

## వివాహ శుభకార్యంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త పడమటి బాపురెడ్డి కుమారుడు స్వామి రెడ్డి వివాహం ఆదివారం జరిగింది. ఈ వివాహ శుభకార్యానికి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంటా తిప్పాపూర్ సింగిల్ విండో సొసైటీ చైర్మన్ ఏనుగు వెంకటరెడ్డి, మండల ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు దాయారి సాయిరెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ నర్సారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు దుర్గారెడ్డి, నరేందర్ రెడ్డి, రమేష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, బాపురెడ్డి పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

## ఘనంగా గట్టు మైసమ్మ విగ్రహ పత్రిష్ఠాపన మహోత్సవం

**సూర్య బోధన్**

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని బురుడు గల్లీలో మేదరి సంఘం ఆరాధ్య ద్కెవం అయిన శ్రీ గట్టు మైస మ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మేదరి సంఘం జిల్లా అధ్యక్షుడు దర్శనం దేవేందర్, జిల్లా సెక్రెటరీ జి. శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి దర్శనం గంగాధర్, లీగల్ అడ్వైజర్ సుదర్శన్, నిజామాబాద్ నగర కార్యదర్శులు ఏగొండ స్వామి, పి.తిరుమల, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి, బిజెపి బోధన్ పట్టణ అధ్యక్షులు పసుపులేటి గోపి కిషన్, బీజేవైఎం అధ్యక్షులు ఎనుగంటి గౌతమ్ గౌడ్, వీ.డి.సి అధ్యక్షుడు గంగాధర్ పట్వారి, ప్రధాన కార్యదర్శి బీర్కూర్ బుజ్జి, గవరపేట శీను, నక్క లింగారెడ్డి, బోధన్ మేదరి సంఘం పెద్దలు సిహెచ్ గంగాధరి, సిహెచ్ నగేష్, దండు పెద్ద సాయిలు, సిహెచ్ రమేష్, మల్లారం ప్రకాష్, దండు చిన్న సాయిలు, కస్ప లింగం, మల్లారం సాయిలు, శంకర్, సతీష్, హనుమంతు, ప్రశాంత్, లాలు, ప్రవీణ్, మహేంద్ర మేదరి సంఘం కుటుంబ సభ్యులు, బుర్రుడు గల్లి వాసులు, శ్రీ గట్టు మైసమ్మ భక్తులు అందరూ భక్తి శ్రద్దలతో పాల్గొన్నారు.

## దూపల్లి లో అఖండ హరినామ స్మరణ సప్త

**సూర్య రెంజల్**

మండలంలోని దూపల్లి లో అఖండ హరినామ స్మరణ సప్త కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహి ంచారు. ఏడు రోజులపాటు చేపట్టినటు వంటి సప్త నిర్వహణ కార్యక్రమ ఆదివారంతో సమస్తం చేపట్టారు. పాడి పంట, వర్షాలు సమృద్ధిగా కురవాలని, గ్రామస్తులు సుఖసంతోషాలతో వర్ధిల్లాలంటూ గత 17 సంవత్సరాల నుండి అఖండ హరినామ స్మరణ సప్త కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఏడు రోజులపాటు భజన కీర్తనలతో హనుమాన్ ఆలయంలో 24 మంది జోడిలతో, పాటు భజన భక్తులు హరినామ స్మరణ చేస్తూ సప్తను చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఏడవ రోజు ముగింపు సందర్భంగా గ్రామంలోని ప్రజలందరి కీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో సప్తనిర్వాకులు గంగారెడ్డి, అశోక్, దేవేందర్, భజన మండలి నిర్వాకులు సాయిలు, శంకర్, గ్రామ పెద్దలు లింగన్న యాదవ్, బాబన్న, లక్ష్మణ్, పోశెట్టి, ప్రతాప్, దాసు, గంగారం, సాయిలు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## యువత చదువుతోపాటు క్రీడలలో రాణించాలి

**సూర్య- బిక్కనూర్**

యువత చదువుతోపాటు క్రీడలలో రాణించాలని మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పురం రాజమౌళి చెప్పారు. ఆదివారం క్రీడాభారతి ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలలో విజయం సాధించిన క్రీడాకారులకు ఆయన బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాభారతి ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రెండవ ఎస్ ఐ నరేందర్, బి ఎం ఎస్ రాష్ట్ర కార్యదర్శి సందుగారి రవీందర్ రెడ్డి, రామదండు ప్రతినిధులు రమేష్ యాదవ్, సాయికుమార్, సింగం శ్రీనివాస్, గంగారం క్రీడాకారులు పాల్గొన్నారు.

## పోక్సో కేసు నమోదు

**సూర్య -మోపాల్**

మోపాల్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక చిత్రాలను సామాజిక మద్యమంలో పెట్టిన వ్యక్తి పై పొక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్ఎచ్ వో సుస్మిత తెలిపారు. బాలికపై జరిగిన వేధింపులకు రాష్ట్ర పోలీస్ ప్రత్యేక విభాగం గుర్తించింది. వారి సూచనల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఆర్టీసీ బస్సు-ట్రాక్టర్ ఢీ... పలువురికి గాయాలు

**సూర్య కామరెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామ శివారులో ఆదివారం సాయంత్రం ఆర్టీసీ బస్సు, ట్రాక్టర్ ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. కామారెడ్డి నుంచి అన్నారం గ్రామానికి వెళ్తున్న ఆర్టీసీ బస్సు గర్గుల్ గ్రామం వద్ద ఎదురు ఎదురుగా ట్రాక్టర్ బస్సు ఢీకొన్నట్లు స్థానికులతో పాటు ప్రయాణికులు తెలిపారు. దీంతో బస్సు డ్రైవర్ సడెన్గా బ్రేక్ వేయడంతో బస్సులో ఉన్న ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారిని కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అన్నారం గ్రామానికి చెందిన గన్నారం పద్మ, తిమ్మకపల్లి కి చెందిన చిట్టాపురం లక్ష్మి, రామారెడ్డి కి చెందిన మాధవి, సయ్యద్ బీ లకు గాయాలు కాగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే ట్రాకర్ బస్సు ముందు భాగాన్ని ఢీకొనడంతో బస్సు స్వల్పంగా దెబ్బతింది. కాగా ఈ విషయమై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని దేవునిపల్లి పోలీసులు పేర్కొన్నారు.